1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 3 సంచిక : 8 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 08 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 8 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 08 January 2026 PAGES : 8 PRICE : 3/-



# జల రాజకీయాలొద్దు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 07)

గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నా. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారు?

ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా? ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు.సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయి.

**వైకాపా వల్లే పోలవరం ఆలస్యం..**

గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం" అని సీఎం అన్నారు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎక్కడో కూర్చొని... ఉచిత సలహాలు ఇస్తుంటారు జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 07)

పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు (జ్ఞుఅంష్ట్రుఅఝుతీ శీఅ రాజూవతీఫ్ఆశీఅ రాఆఅసశీశీతీ). తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ల్పాంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా -మిగతా 2లో

## కర్ణాటక సీఎం సరికొత్త రికార్డు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 07)

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కర్ణాటక చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా కొనసాగిన నేతగా రికార్డు సృష్టించనున్నారు. గతంలో దేవరాజ అరసు (కాంగ్రెస్) ఏడు సంవత్సరాల 239 రోజుల రికార్డును సిద్ధరామయ్య బుధవారంతో అధిగమించనున్నారు. దేవరాజ అరసు ముఖ్యమంత్రిగా విరామం లేకుండా కొనసాగగా, సిద్ధరామయ్య 2013-18 వరకు, 2023 నుంచి ఇప్పటివరకు కొనసాగుతున్నారు. అరసు, సిద్ధరామయ్య తర్వాత నిజలింగప్ప (కాంగ్రెస్) మాత్రమే ఏడేళ్లకు పైగా సీఎంగా పని చేశారు. తాజా రికార్డుతో పాటు ఆర్థిక మంత్రిగా 16 బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన నేతగా కూడా -మిగతా 2లో

## రాజధాని రైతులకు రుణమాఫీ మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 07)

రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూమిని త్వరగా అభివృద్ధి చేస్తామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా ప్రాంగణం పూర్తిచేయాలని సీఎం చెప్పారన్నారు. తుళ్లూరు మండలం వడ్డమానులో రెండో విడత భూ సమీకరణ ప్రక్రియను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాజధాని ప్రాంత రైతులకు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే శ్రావణకుమార్ కోరారన్నారు. ఇప్పుడే సీఎం చంద్రబాబుతో మాట్లాడానని.. దానికి ఆయన అంగీకరించారని చెప్పారు. ఈనెల 6వ తేదీ వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తామని మంత్రి ప్రకటించారు. రూ.1.50లక్షల వరకు దీన్ని వర్తింపజేస్తామని తెలిపారు. రైతుల కౌలు పెంచేందుకు సీఎం ప్రాథమికంగా అంగీకరించారని మంత్రి చెప్పారు.

**జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు: ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్**

రాజధాని నిర్మాణానికి అడ్డుపడిన జగన్‌కు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆయన చేసిన అన్యాయంపై రైతులు నిరసన తెలిపారని చెప్పారు. రాజధానిలో రెండో విడత భూసమీకరణ సందర్భంగా వడ్డమానులో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్థికపరమైన అంశాల్లో కేంద్రాన్ని ఒప్పించి సీఎం చంద్రబాబు నిధులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అన్ని విధాలుగా ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. రాజధాని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం అడ్డుకుందని.. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## 'భోగాపురం'పై వైకాపా చెప్పేదంతా బోగస్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 07)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి అనుమతులన్నీ 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వమే సాధించిందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అప్పట్లో విమానాశ్రయ నిర్మాణానికి జారీ చేసిన ఉత్తర్వులు, కేంద్ర అనుమతులను వివరించారు. విమానాశ్రయ నిర్మాణానికి రూ.750 కోట్లు తెదేపా ప్రభుత్వమే ఖర్చు చేసిందని వెల్లడించారు. "విమానాశ్రయ నిర్మాణంలో జగన్‌మోహన్‌రెడ్డి పాత్ర ఏమీ లేకున్నా.. -మిగతా 2లో

## పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి?: నారా లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 07)

అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేకపోయిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు."అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలి. ఆర్థిక రాజధాని విశాఖే. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం. సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం" అని లోకేశ్ స్పష్టం చేశారు. -మిగతా 2లో

## వసతి గృహాల విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 07)

రాష్ట్రంలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భద్రతతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. గుంటూరులోని పరివర్తనభవన్‌లో కళాశాల విద్యార్థినుల వసతిగృహాన్ని మంత్రి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించారు. ఓ మరుగుదొడ్డి అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిని ప్రశ్నించి, శుభ్రం చేయాలని ఆదేశించారు. గడువు తీరిన చిక్కీలు ఇస్తున్నారని, కొన్ని కూరల్లో రుచి, నాణ్యత ఉండట్లేదని విద్యార్థినులు ఆయనకు ఫిర్యాదుచేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మంత్రి భోజనం చేశారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, మేయర్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, జిల్లా సాంఘిక సంక్షమశాఖ ఉప సంచాలకుడు యు.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**మౌలిక వసతులకు రూ.వందల కోట్లు**

అనంతరం విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. చిక్కీలను పరిశీలించగా గడువులోపే ఉన్నాయని, -మిగతా 2లో

## ఈ ఏడాది చివరి నాటికి ఆపరేషన్‌లోకి మచిలీపట్నం పోర్టు: మంత్రులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 07)

ఈ ఏడాది డిసెంబర్ నాటికి మచిలీపట్నం పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకువస్తామని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులపై కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెంచి నిర్ణీత సమయానికి ఆపరేషన్‌లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోర్టు పనుల్లో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బందులన్నింటినీ పరిష్కరించి పనుల్లో వేగం పెంచినట్టు తెలిపారు. ఇప్పటికే 50శాతం పోర్టు పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ఫిషింగ్ హార్బర్‌ను కూడా ఈ సంవత్సరం జూన్ నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో సరైన డిజైన్లు ఇవ్వకపోవడం వల్ల హార్బర్ పనుల్లో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. ఇటీవల ఐఐటీ చెన్నై నుంచి కొత్త డిజైన్ వచ్చిందని.. దీని ద్వారా సీ మౌత్‌ను ఓపెన్ చేసి పనులు చేపట్టినట్లు చెప్పారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్‌కు మాజీ మంత్రి, దివంగత నేత నడకుదిటి నరసింహారావు పేరు పెడుతూ జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీగంధం చెట్ల దొంగలపై పోలీసుల ఉక్కుపాదం

## ఐదుగురు అరెస్ట్

## కంభం పోలీసులను అభినందించిన ఎస్పీ

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 7)





కంభం మండల పరిధిలో శ్రీగంధం చెట్లను అక్రమంగా నరికి దొంగతనం చేసిన ఐదుగురు నిందితులను కంభం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసును మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్వీయ పర్యవేక్షణలో, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు ఆధ్వర్యంలో, కంభం సీఐ కె మల్లికార్జున, ఎస్ఐ శివకృష్ణారెడ్డిలు ఛేదించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు డిఎస్పీ యు నాగరాజు వెల్లడించారు. కంభం మండలం తురిమెల్ల గ్రామానికి చెందిన బెల్లంకొండ నాయుడు (రిటైర్డ్ ఎంఈఓ) సర్వే నంబర్ 767లోని 2.85 ఎకరాల పొలంలో, అటవీ శాఖ అనుమతితో పెంచుకున్న సుమారు 300 శ్రీ గంధపు చెట్లలో నుంచి 10 చెట్లను నిందితులు రెండు విడతలుగా నరికి దొంగతనం చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ దొంగతనం 09.09.2025 నుండి 14.09.2025 మధ్య జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనపై కంభం పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. కేసులో మండ్ల వేణు, ఏ నరసింహ, షేక్ ఫారుక్, భూపని రామయ్య, భూపని శివ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరంతా మార్కాపురం జిల్లాకు చెందిన వారేనన్నారు. వారి నుంచి ఒక గొడ్డలి, ఒక రంపం మోటార్ సైకిల్, నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితులు మరోసారి శ్రీగంధం చెట్లను నరుకుటకు సిద్ధమై 6.1.2026 సాయంత్రం తురిమెల్ల గ్రామ బస్టాండ్ వద్దకు చేరుకున్న సమయంలో ముందస్తు సమాచారం మేరకు పోలీసులు చాకచక్యంగా దాడి చేసి రాత్రి 9.15 గంటలకు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా ఛేదించిన కంభం సీఐ కె మల్లికార్జున, ఎస్ఐ ఏ శివకృష్ణారెడ్డి, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# మెగా ఫ్యాన్స్ ఇందుర్తి డుంబు (ప్రసాద్) కాపునాడు ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్స్‌కి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)

ఒంగోలు పట్టణంలో కర్నూల్ రోడ్డు గ్రాండ్ హోటల్ నందు మెగా ఫ్యాన్స్, కాపునాడు ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు జనవరి 12వ తారీకు విడుదల కానున్న చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమా విడుదల సందర్భంగా మెగా ఫ్యాన్స్ ఇందుర్తి డుంబు ఆధ్వర్యంలో రావూరి బుజ్జి అధ్యక్షతన ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఘనంగా సన్మానించుకొని వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా మెమెంటోలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసి చైర్మన్ ఘనశ్యామ్, పర్చూరు చీరాల జనసేన టిడిపి కోఆర్డినేటర్ డాక్టర్ రవికుమార్, చిరంజీవి ఫ్యాన్స్ నాయకులు షేక్ కరిముల్లా, కాపునాడు జిల్లా అధ్యక్షులు పోగుల మల్లికార్జునరావు, కాపు నాయకులు వెంగన్న, కాపు నాయకులు కత్తి శీను, కాపునాడు జిల్లా అధ్యక్షురాలు మంచాల కవిత, ప్రధాన కార్యదర్శి దాసరి పిచ్చయ్య నాయుడు, పొదిలి నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడు వెలుగోలు కాశీనాథ్, ఈ కార్యక్రమంలో ఇందుర్తి ఉదయ్ ,పవన్ నాయుడు, వేణు, కిరణ్, ఎం నిడమానూరు శీను, కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరంజీవితో మాకు ఉన్న అనుబంధం ప్రజారాజ్యం పార్టీ అప్పటినుంచి అలా కొనసాగుతూనే ఉందని ఆయన స్ఫూర్తితో కోట్లాదిమంది రక్తదానం, నేత్రదానం, మెగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ఆయన బాటలో నడుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు నడుస్తున్నారని అభిమానుల్ని కొనియాడారు. అదేవిధంగా జనవరి 12వ తేదీ విడుదలవుతున్న చిరంజీవి గారి మన శంకర వరప్రసాద్ సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, మీడియా మిత్రులను ఘనంగా సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని మెగా ఫ్యాన్స్‌ని అభినందించారు.

# కోడి పందేలు, పొట్టేళ్ల పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 7)



సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు మరియు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్య నేరమని తెలిపారు. కోళ్లకు కాలికి కత్తులు కట్టడం గాయాలు చేయడం మూగ జీవులకు హాని కలిగించి ఆనందించడం మరియు మూగజీవాలపై పందేలు కాయడం నేరం అవుతుందన్నారు. కోడి పందేలు నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొనిన వారిపై చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును. ఈ ఉత్తర్వులు ఉల్లంఘించిన వారి పై సెక్షన్ 10 – ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ ఆక్ట్ 1974, సెక్షన్ 34– జంతుహింస నివారణ చట్టం 1960 ల ప్రకారం చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్‌తో పాటుగా పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పి గ్లోరియా, డియంహెచ్‌ఓ డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లైస్ డియం శ్రీలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, డిఎస్పీ, తదితరులు ఆవిష్కరించారు.

## మొదటి పేజీ తరువాయి

### కర్ణాటక సీఎం సరికొత్త రికార్డు

సిద్ధరామయ్య రికార్డు సృష్టించారు. రానున్న మార్చిలోనూ తానే బడ్జెట్ ప్రవేశపెడతానని, 2028 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య ప్రకటించటం గమనార్హం. ముఖ్యమంత్రిగా ఉన్నా ఆర్థికశాఖ కూడా సిద్ధరామయ్య వద్దే ఉంది. సీఎంగా ఆయన రికార్డు నేపథ్యంలో అభిమానులు రాష్ట్రవ్యాప్తంగా నాటుకోడి, రాగిముద్ద, బిర్యానీలు పంచి, సంబరాలు చేసుకున్నారు.

### పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటి?: నారా లోకేశ్

నీటి వివాదంపై..

"సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటి? తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

### వసతి గృహాల విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

అయినా దీనిపై విచారణకు ఆదేశించానన్నారు. పొరుగుసేవల విధానంలో మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. రాష్ట్రంలోని హాస్టళ్ల మరమ్మతులకు రూ.203 కోట్లు, 29 నూతన వసతిగృహాల భవనాలకు రూ.105 కోట్లు కేటాయించామని వివరించారు. నాణ్యమైన భోజనం తయారుచేసేలా సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నామని.. గుంటూరు జిల్లా సిబ్బందిని కూడా పంపాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

### 'భోగాపురం'పై వైకాపా చెప్పేదంతా బోగస్

దాన్ని మేమే నిర్మించామని వైకాపా క్రెడిట్ చోరీకి పాల్పడుతోంది. రాష్ట్రంలో గత ఏడాదిన్నరలో జరిగిన అభివృద్ధి పనులన్నీ తామే చేశామని వైకాపా నేతలు మాట్లాడుతున్నారు. 'విశాఖపట్నంలో ఉన్న విమానాశ్రయం సరిపోదా?' అంటూ జగన్ చేసిన ప్రకటనలు వారికి గుర్తు లేవా? విమానాశ్రయ భూముల్లో 500 ఎకరాలు తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కొట్టేసింది జగన్‌మోహన్‌రెడ్డే. ఆ భూమిని తిరిగి విమానాశ్రయ నిర్మాణానికి కేటాయిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు' అని పేర్కొన్నారు.

### ఎక్కడో కూర్చొని... ఉచిత సలహాలు ఇస్తుంటారు: జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన అక్రమ కేసులా?

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన రౌడీషీటా

రాష్ట్రంలో ప్రజా పరిపాలన కాకుండా

రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్న నారా లోకేష్

విశాఖపట్నంలో విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై పెట్టిన రౌడీషీట్ ను ఎత్తివేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)



రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ బుధవారం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మల్లయ్య లింగం భవన్ సిపిఐ జిల్లా కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లంగి రవీంద్రారెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో అక్రమ కేసులు బనాయిస్తూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తూ జైలుకు పంపడాన్ని ఖండించారు. ఈ రాష్ట్రంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు మీ ఇంట్లో ఉన్నటువంటి ఆస్తులు అడగడం లేదు ఎన్నికలలో ఏవైతే హామీలు ఇచ్చారో విద్యార్థులకు యువజనలకు వాటిని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేస్తే గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో పెట్టినటువంటి దొంగ కేసులను బయటికి తోడి విద్యార్థి యువజన సంఘాల నాయకులను జైలుకు పంపుతూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులను కేసుల ద్వారానో జైల్లోకు పంపడం ద్వారానో రౌడీ షీట్లు ఓపెన్ చేయడం ద్వారానో విద్యార్థి యువజన ఉద్యమాలను అనిచివేయాలని చూస్తూ రాష్ట్రంలో ప్రజా పరిపాలన కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో వైయస్సార్సీపి ప్రభుత్వం విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పులు ప్రశ్నిస్తే వారి పైన కేసులు పెడతారా అని మన ప్రభుత్వం వస్తే మీకు విద్యార్థులకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి నేరుగా తీసుకురండి మేము కేసులు పెట్టడం అరెస్టు చేయడం గృహనిర్బంధాలు చేయడం ఇలాంటివి మా ప్రభుత్వంలో ఉండదని చెప్పిన నారా లోకేష్ ఈరోజు మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన ఎలా కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన పెట్టినటువంటి అక్రమ కేసులు వేయాలని విశాఖపట్నంలో విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై పెట్టిన రౌడీషీట్ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు లెనిన్ బాబు, వైయస్సార్ విద్యార్థి విభాగం ఒంగోలు నియోజకవర్గ అధ్యక్షులు వేముల శ్రీకాంత్, కొత్తపట్నం మండల అధ్యక్షులు దొరం హేమంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేయాలి

తాడివారిపల్లిలో కుటుంబ సభ్యులను పరామర్శించి, వివరాలు సేకరణ

మార్కాపురం డిఎస్పిని డిమాండ్ చేసిన దళితనేత నీలం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)



యానాది కులానికి చెందిన జయంపు కృష్ణను చంపిన హంతకుడు కొమరోలు రంగయ్యను అరెస్టు చేయాలని మార్కాపురం డిఎస్పీ యు నాగరాజును దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ నెల 2వ తేదీన బేస్తవారిపేటలో హత్యకు గురైన జయంపు కృష్ణ స్వగ్రామమైన తాడివారిపల్లె గ్రామాన్ని నీలం నాగేంద్రరావు బుధవారం సందర్శించారు. హతుని కుటుంబ సభ్యులను అడిగి హత్య జరిగిన తీరును తెలుసుకున్నారు. జయంపు కృష్ణ తాడివారిపల్లె గ్రామానికి చెందిన ఎస్టి యానాది కులస్తుడు కాగా మోక్షగుండం గ్రామానికి చెందిన కొమరోలు రంగయ్య అను నతనితో కలిసి బేస్తవారిపేట లో నివాస ఉంటున్నారు. వీరికి భార్య పిల్లలు లేరు. వీరిద్దరూ గొర్రెలను తెచ్చి మటన్ వ్యాపారం చేసేవారు. ఈ క్రమంలో జనవరి 1వ తేదీన వచ్చిన వృద్ధాప్య పెన్షన్ డబ్బులతో ఇద్దరూ మద్యం సేవించారు. మద్యం మత్తులో ఘర్షణపడి రంగయ్య కృష్ణను దారుణంగా చంపి పారిపోయాడు. ఈ ఘటన బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో 1/26 హత్య, ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదు అయినది. సాధారణంగా పోలీసు వారు హత్య కేసుగా నమోదు చేస్తారే కానీ వెంటనే ఎస్సీ ఎస్టీ టాక్టు వేయరు. ప్రత్యేకించి మార్కాపురం డివిజన్లో ఎస్సీ ఎస్టీ యాక్టివేయాలంటే పోలీస్ అధికారులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. కానీ మార్కాపురం డిఎస్పీ నాగరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి అతని సోదరుడు అల్లూరిచే ఫిర్యాదు తీసుకొని హత్య మరియు ఎస్సీ ఎస్టీ యాక్టివ్ కూడా వేయటం జరిగిందన్నారు. గతంలో ఎర్రగొండపాలెంలో తూమాటి చెన్నమ్మ అను మహిళ అత్యాచారం హత్య జరిగితే అప్పటి యర్రగొండపాలెం సిఐ, మార్కాపురం డిఎస్పీలు కేసు తారుమారు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ యాక్ట్ వేయకుండా సీఐ రాములు నాయక్ సంవత్సరం పాటు డీఎస్పీ చెప్పిన ఎస్సీ, ఎస్టీ యాక్టివేయకుండా ఛార్జ్ షిట్ కూడా తయారు చేశాడన్నారు. తాము జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేసి ఆందోళనలు చేసి ఎస్సీ మహిళ హత్య కేసులో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ వేయించామన్నారు. కావున మార్కాపురం జిల్లా ఏర్పడిన నూతన సంవత్సరం రోజే జరిగిన ఎస్టి యానాది కులస్తుడైన జయంపు కృష్ణ హత్య కేసులో హంతకుడైన కొమరోలు రంగయ్యను అరెస్టు చేయాలని హత్య కేసు రిపోర్టు త్వరగా మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌కి పంపాలని మార్కాపురం డిఎస్పీ యు నాగరాజును కలిసి దళిత నేత నీలం డిమాండ్ చేశారు. నీలం వెంట మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకు మాను రవి, పత్రా బంగారం, హతుని కుటుంబ సభ్యులు, సర్పంచ్ జనుమాల జాన్, తదితరులు ఉన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, తనయుడు కృష్ణచైతన్య



(షణ్ముఖ వెలుగు, తాడేపల్లి, జనవరి 7)

తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బుధవారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి మధ్య పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కుమారుడు అన్నా కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 7)

ప్రకాశం జిల్లాకు తలమానికంగా మారనున్న రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. బుధవారం ఆయన రామాయపట్నం పోర్టును సందర్శించారు. పోర్టు నిర్మాణ పనులు, భూ సేకరణపై సంబంధిత అధికారులతో తొలుత కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీతో కలిసి ఆయన సమీక్షించారు. ఆయా పనులలో పురోగతిని అధికారులు, పోర్టు నిర్మాణ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకు వివరించారు. పనులు త్వరగా పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని వారిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సముద్రంలోకి వెళ్లి బెర్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కందుకూరు డివిజన్ పరిధిలోని కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం, వలేటివారిపాలెం 5 మండలాలు ప్రకాశం జిల్లాలో కలవడంతో అందులో భాగంగా నిర్మాణంలో ఉన్నటువంటి రామాయపట్నం పోర్టు కూడా ప్రకాశం జిల్లా పరిధిలోకి రావడం జరిగిందన్నారు. రామాయపట్నం పోర్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు మొదటిసారిగా రావడం జరిగిందన్నారు. పోర్టు పనుల పై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ పోర్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ కూడా దాదాపు పూర్తి కావడం జరిగిందన్నారు. మొదటి విడత పనులు దాదాపు 80 శాతం పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ (తరువాయి 4లో...)






# ప్రభుత్వం పట్ల ప్రజల సంతృప్తే లక్ష్యంగా పనిచేయాలి

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 7)

కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల సంతృప్తి లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఎంపీడీవోలు, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారులు, డిఆర్డిఏ అధికారులతో మంత్రి డివిస్ బీవీ స్వామి విడివిడిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు నిర్మాణంతో పాటు వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఉన్న డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి పరిశుభ్రత పారిశుద్ధ్యం పెంపొందించాలన్నారు. అనంతరం డిఆర్డిఏ వెలుగు అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో మహిళలందరికీ అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు అందుకునేలా చైతన్యవంతం చేయాలన్నారు. అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వం పట్ల ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.





# ఉపాధ్యాయుడిగా మారిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

### చాక్ పీస్ చేతబట్టి పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించిన మంత్రి

(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 7)

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం, పాలనాపరమైన అంశాల్లో తీరిక లేకుండా ఉండే రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బుధవారం ఓ పాఠశాలలో ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బుధవారం కొండపి మండలం తాటాకులపాలెం మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా చాక్ పీస్ చేతబట్టి తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురు విద్యార్థులను ప్రశ్నలడిగారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని కష్టపడి చదివి





4

# మార్కాపురం జిల్లా అభివృద్ధిలో సచివాలయ ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలి

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 7)

మార్కాపురం జిల్లా అభివృద్ధిలో సచివాలయ ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల సచివాలయ ఉద్యోగులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన మార్కాపురం జిల్లా అభివృద్ధిలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి ఇది వారి సొంత జిల్లాగా భావించి పని చేయాలన్నారు. మార్కాపురం జిల్లాకు మంచిపేరు తెచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం ఎఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, ఇతర నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)




# సూర్యలంక బీచ్‌లో అభివృద్ధి పనులకు పునాదులు

### కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 7)

సూర్యలంక బీచ్ ను ప్రపంచ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి పునాదులు వేసి పనులు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం సూర్యలంక బీచ్ వద్ద అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ ని ప్రపంచ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద 97 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న పనులపై ఆయన ఆరా తీశారు. సూర్యలంక బీచ్ వద్ద ఎక్స్పీరియన్స్ కేంద్రాలకు సంబంధించి పనులు ప్రారంభించకపోవడం గల కారణాలను ఆయన ఆరా తీశారు. వాటికి సంబంధించిన డిజైన్ పనులు ఎప్పటికీ పూర్తి చేస్తారని, పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ఆయన అధికారులను ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిర్మాణాలకు కేటాయించిన స్థలమును మ్యాపుల ద్వారా ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ఆటంకాలను తొలగించినప్పటికీ పనులు వేగంగా జరగబోవుటకు గల కారణాలను ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పనులను ఆయన పరిశీలించారు. పనులు వేగంగా ఒకదాని వెంట ఒకటి జరగాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. హరిత రిసార్ట్లో నిర్మాణంలో ఉన్న పర్యాటక సమాచార కేంద్రం, పరిపాలన భవన పనులను ఆయన పరిశీలించి పనుల పురోగతిపై అరా తీశారు. సూర్యలంక బీచ్ లో చేపట్టిన పనులన్నీ సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని, పనుల పురోగతికి సంబంధించి వారం వారం నివేదికను అందజేయాలని ఆయన పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. సూర్యలంక బీచ్ వద్ద విఆర్ఓ, విలేజ్ అసిస్టెంట్ లను (తరువాయి 4లో...)





# రామాయపట్నం పోర్ట్ మొదటి విడత నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి







నాటికి పోర్టు పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించే విధంగా నిర్మాణ సంస్థ అయిన నవయుగ కంపెనీ పనిచేస్తుందన్నారు. ప్రకాశం జిల్లాకు రామాయపట్నం పోర్టు తలమానికంగా మారనున్నదని, ఈ పోర్టు అందుబాటులోకి వస్తే దాని అనుబంధంగా వివిధ కంపెనీలు రావడంతో ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పోర్టుతో పాటు బిపిసిఎల్ రిఫైనరీ రావడం జరుగుతుందని, ఇప్పటికే వైజాగ్‌లో ఒక బిపిసిఎల్ రిఫైనరీ ఉందన్నారు. రాష్ట్రంతో పాటు ప్రకాశం జిల్లాకు రామయపట్నం, బిపిసిఎల్ ప్రాజెక్టులు చాలా ప్రాధాన్యమైనవిగా చెప్పుకోవచ్చన్నారు. పోర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని, రెవెన్యూ అధికారులు ఇక్కడ అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం నిర్వాసిత ప్రజలకు తెట్టులో నిర్మించిన పునరావాస కాలనీని కలెక్టర్ సందర్శించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కోర్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, నవయుగ కాంట్రాక్టర్ కంపెనీ ప్రతినిధి నారాయణ, మ్యారీ టైమ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరాం, బీపిసిఎల్, ఇండోసోల్ కంపెనీల ప్రతినిధులు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 7)

మండలంలోని జువ్వలేరు, పొదిలి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబి 2025-26లో సాగులో ఉన్న ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకుల కు తెలిపి వెంటనే ఈ పంట నమోదు ప్రక్రియ లోనికి తీసుకొని రావాలని వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ చెందిన పంటలు సామాజిక వనాలు, సోషల్ ఫారెస్ట్ అయిన సుభాబుల్, జామాయులను ఈ పంట నమోదు తప్పనిసరి నమోదు చేచాలని మరియు అని ప్రభుత్వం కల్పించే వ్యవసాయ పథకాలు, రాయితీలకు ఈ పంట నమోదు ప్రామాణికమని దీని వలన రైతులకు ఉప యోగాలు ఉన్నాయని తెలిపారు. మరియు ఈ పంట చేయించు కోకపోతే పండిన పంటను మద్దతు ధర కి అమ్ముకోవాల్సినపుడు కూడా సమస్యలు వస్తాయని అలా జరగకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రైతులను కోరారు. కంది పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు. కందిలో కాయ ఈగ పురుగు నివారణకి ప్రొఫెనోఫాస్ 400 మీ.లీ లేదా థయాక్లోప్రిడ్ 100 మీ.లీ లను ఎకరానికి పిచికారి చేయాలి. కంది బెట్ట దశలో ఉంటే పూత రాలకుండ 13:0:45 ఎకరానికి 2 కిలోలు, 100 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. కాయ ఈగ పురుగు నివారణకి ప్రొఫెనోఫాస్ 400 మీ.లీ రైతులకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఇతర పంటలలోను ఆశించు పురుగులు, వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్లీన్, గ్రీన్ ప్రోగ్రాం









(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 7)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా బుధవారం క్లీన్ , గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. అనంతరం కళాశాలలో డ్రగ్స్, ప్లాస్టిక్ వాడకం, పర్యావరణం తదితర అంశాలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత పర్యావరణ ప్రాముఖ్యత తెలిపే స్కిట్ నిర్వహించారు. విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ఎ. శ్రీనివాసరావు, ఎన్ ఎస్ ఎస్ పిఓ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్‌లో అభివృద్ధి పనులకు పునాదులు

కేటాయించి రోజువారి పనుల పురోగతి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. సూర్యలంక బీచ్ వద్ద గల ఫిష్ ఆంధ్ర షాపులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. షాపు తొలగింపుల విషయంలో షాపు యజమానుల సమస్యలను, షాపు నిర్మాణాల వివరాల పై మత్స్యశాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. ఫిషాంధ్ర షాపు నిర్వాహనదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్ ఓడరేవు ప్రాంతంలోని గిరిజన కాలనీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనుల యొక్క జీవనస్థితిగతులను, వారి ఆదాయ వివరాలను గిరిజనుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. గిరిజనులు వారిని ఈ ప్రాంతం నుండి దూరంగా పంపకుండా దగ్గరిలోనే వారికి నివాస ప్రాంతం చూపాలని వారు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. సూర్యలంక బీచ్ లో నిర్వహించినటువంటి పనులన్నీ పూర్తయితే ఈ ప్రాంతం పర్యాటకంగా బాగా అభివృద్ధి చెంది ప్రతి ఒక్కరికి జీవనోపాధి కలుగుతుందని, ఎవరు అధైర్య పడవద్దని, అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్, ఓడరేవు వద్ద ఉన్న 20 గిరిజన కుటుంబాలను ఖాళీ చేయించి వారి నివాసం కొరకు అడవి రెవెన్యూ గ్రామంలో ఆదర్శనగర్ వద్ద జగనన్న లేఅవుట్ లోని సర్వేనెంబర్ 275-5ఎ1లో నిర్దేశించిన ప్రాంతాన్ని మ్యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి సంబంధిత వివరాల పై బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి, తహశీల్దార్‌ను ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, బాపట్ల తహసిల్దార్ సలీమా, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, మండల ఎంపీడీవో, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా మారిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

తల్లిదండ్రులు కలలు నెరవేర్చాలన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. విద్యా శాఖలో మంత్రి లోకేశ్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని మన రాష్ట్ర విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా లోకేశ్ తీర్చిదిద్దుతున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## మార్కాపురం జిల్లా అభివృద్ధిలో సచివాలయ ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలి





# గతంలో ఎన్నడు జరగని విధంగా జిల్లాలో కొత్తదనంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

**గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చక్కగా చేయాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**
**గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 7)

ఈ నెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కేంద్రం లో ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై సమన్వయ సమావేశాన్నిజిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న జిల్లా కేంద్రం పోలీస్ పెరేడ్ మైదానం నందు నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను అధికారులు అందరు సమన్వయం తో పని చేసి ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 26 న జిల్లా కేంద్రం లోని పోలీస్ పెరేడ్ మైదానము నందు ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. జాతీయ పతాకం, ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, మరియు పోలీస్ పెరేడ్ కోసం పోలీసులు, మాజీ సైనికులు, యన్‌సిసి, స్కౌట్ పోలీసు బ్యాండ్, విద్యార్థుల పెరేడ్ చక్కగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ దీని పై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మొత్తానికి జాయింట్ కలెక్టర్ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు అన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరిగిన సంక్షేమ మరియు అభివృద్ధికి సంబంధించి క్లుప్తంగా స్పీచ్ తయ్యారు చేయాలని సిపిఓను, ఐఅండ్‌పిఆర్ ఏడి ని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి అభివృద్ధి సంక్షేమం క్లుప్తంగా సమాచారాన్ని ఈ నెల16 తేదీ సాయంత్రం కల్లా సిపిఓ, సమాచార శాఖ ఏడికి అందజేయాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

### శకటాలు, స్టాల్స్, సిట్టింగ్ ఏర్పాట్ల

ప్రోటోకాల్ ఏర్పాట్లును బాపట్ల ఆర్డీఓ, తహశీల్దార్ చూడాలన్నారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉండే విధానగా సాంస్కృతిక కార్యక్రమాల ఎంపిక చేయాలని,మరియు మంచి నైపుణ్యం మాట చాతుర్యం కలిగిన యాంకర్ ను ఏర్పాటు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ మైదానం నందు సదును చేయడం టెంట్స్ ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి ఈ ఈ ను ఆదేశించారు. గ్రౌండ్ నందు అంబులెన్స్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకి సూచించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలియజేసేలా 14 శకటాల ప్రదర్శన మరియు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్య ప్రముఖులకు, మీడియాకు, విద్యార్థులకు హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలని డిఎస్ఓను, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు, జిల్లాలో వివిధ రకాలుగా సేవ చేసిన స్వచ్ఛంద సంస్థలు, జాతీయ స్థాయి లో గుర్తింపు పొందిన వారికి, జిల్లాలో ఇతర కార్యక్రమాలు బాగా చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రశంసాపత్రాల వివరాలను కలెక్టరేట్‌లోని ఏఓకి జాబితాను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల ఆర్డీఓ పి గ్లోరియా, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, డిఈఓ శ్రీనివాస్, పశుసంవర్ధకశాఖ జె డి వేణు గోపాల్, ఐ అండ్ పిఆర్ ఏడి పి వెంకట్రమణ, సిపిఓ ఏఎస్ రాజు, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డిప్యూటీ కలెక్టర్ లవన్న, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్ పిడిలు, విజయ లక్ష్మి, రాధమాధవి, వెంకటేశ్వరరావు, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, మునిసిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ అరుణ, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ షఫీ, బాపట్ల, చీరాల తహశీల్దార్లు షేక్ సలీమా, గోపి కృష్ణ, పోలీసుశాఖ నుండి డిఎస్పీ, శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)

గ్రామీణ పేదల బ్రతుకుల్లో వెలుగుల కోసం కృషి చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం మరింత అభివృద్ధి కావాలని ఐటిడిఎ ఏపీఓ కందుకూరి నాగేశ్వరరావు, ఎర్రగొండపాలెం మండల ఏపీఓ ఎం శైలజ ఆకాంక్షించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఎండిఓ ఆఫీస్ ప్రాంగణంలో వారు ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, వికసితభారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ (వి బి జి రామ్ జి) పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం మోపుతూ, పేదల పొట్ట కొట్టే విధంగా ఉన్నదని అన్నారు. పాత చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య, మండల ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంకు "రెవెన్యూ క్లినిక్"

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 7)
రెవెన్యూ సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం" రెవెన్యూ క్లినిక్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం కొండేపి నియోజకవర్గంలోని కొండేపి మండలం,తటాకులపాలెం గ్రామంలో నిర్వహించిన "మీభూమి - మీ హక్కు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ రీ-సర్వే పూర్తయిన గ్రామాలలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.భూ వివాదాలు లేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్వామి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పాలకులు రైతుల పాసుపుస్తకాలపై, హద్దు రాళ్లపై వ్యక్తిగత ఫోటోలను ముద్రించిదని మంత్రి చెప్పారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే రైతులకు సంబంధించిన భూముల వివరాలు, హద్దులు వెంటనే తెలుసుకోవచ్చున్నారు. భూమికి సంబంధించిన వారసులకు వారి సంబంధించిన భూమి ఎక్కడ ఉందో తెలియక పోయిన స్కాన్ చేస్తే లొకేషన్ ద్వారా తమ భూమి వద్దకు వెళ్ళేలా ప్రభుత్వం సౌకర్యం కల్పించిందన్నారు. కొత్త పాసు పుస్తకాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే తహాసీల్దార్లకు దరఖాస్తు చేసుకుంటే వెంటనే, వాటిని వారు పరిష్కరిస్తారన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా 20 వేల రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని మంత్రి స్పష్టం చేశారు. గతంలో మన ప్రభుత్వం పశు వులకు మేత, విత్తనాలకి సబ్సిడీ, రైతులకు రుణాలు ఇచ్చామని, మరలా ఈ పథకాలను ప్రభుత్వం త్వరలో తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 లక్షల మందికి ఈ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం తటాకులపాలెంలో 200 పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. పది మందికి అన్నం పెట్టే రైతు కష్టాల్లో ఉండకూడదని రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన తెలిపారు. కులం,మతం, పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. తల్లికి వందనం పథకం క్రింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకి తల్లుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో ఇళ్ళ నిర్మాణాలు మద్యలో ఆగిన వాటికి కూడా నిధులు మంజూరు చేసి అవి కూడా పూర్తి అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్వామి తెలిపారు. జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ మట్లాడుతూ జిల్లాలో దాదాపు 700 గ్రామాలకు గాను ఇప్పటికే సుమారు 300 గ్రామాలలో రీ సర్వే పూర్తిచేశామన్నారు. అందులో 196 గ్రామాలలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు 77 వేల పట్టాదారు పాసు పుస్తకాలు ముద్రించి మన జిల్లాకి రావటం జరిగిందన్నారు. అందులో కొన్ని తప్పులని గుర్తించి తిరిగి పంపించి వాటిని సరి చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యలు తక్షణ పరిష్కారం అయ్యేలా సమూల మార్పులు, సంస్కరణలు ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అందులో బాగంగా నిషేదిత భూముల జాబితా 22 (ఏ)లోని పట్టా భూములకు సంబంధించిన భూములన్నిటినీ సుమోటోగా తీసుకొని తక్షణమే తొలగించమని ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. అదేవిందగా 10 సంవత్సరాలు దాటిన మాజీ సైనికులకు , స్వాతంత్రం సమరయోధులకి, పేదలకి ఇచ్చిన అసైన్మెంట్ భూములు ఎక్కడయినా 22(ఏ)లో ఉంటే వాటిని తొలగించటానికి ప్రభుత్వం జాయింట్ కలెక్టర్లకు అధికారాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. మన జిల్లాలో ప్రధాన సమస్య జీరో ఖాతా, నోషనల్ ఖాతా, సర్వే నంబర్ పోర్ట్ ఉన్నాయని, ఇప్పటికే కొన్ని పరిస్కరించామని, ఇంకా కొన్ని ఉన్నాయి అని వాటిని పరిష్కరించడానికి మండల తహసీల్దార్లకు అధికారాలు ఇస్తూ జీవో జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళావతి, డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, తదితర అధికారులు, పాల్గొన్నారు.

## వీబీఉజీ రామ్‌జీ పథకంపై ప్రతిపక్షల దుష్ప్రచారం తగదు

### బీజేపీ నేత డాక్టర్ ఏలూరి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 7)
ప్రతిపక్షలు వీబీఉజీ రామ్ జీ పథకంపై కావాలనే దుప్ప్రచారం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆరోపించారు.
గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం కేవలం ఉపాధి హామీ కార్యక్రమం మాత్రమే కాదని, "వికసిత భారత్‌ఉ2047" లక్ష్యన్ని సాకారం చేసే దీర్ఘకాలిక దార్శనిక చర్య అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ గొప్ప ఆలోచన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఇకపై 125 రోజుల వేతన హామీ కల్పించినట్టు తెలిపారు. గతంలో 100 రోజులకు మాత్రమే పరిమితమైన ఉపాధి అవకాశాలను ఇప్పుడు మరో 25 రోజులు పెంచడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుస్తున్నట్లు చెప్పారు. ఉపాధితో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆస్తుల సృష్టి, జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ఈ పథకం రూపుదిద్దుకుందని వివరించారు. ఇలాంటి సమగ్ర అభివృద్ధి పథకాన్ని స్వాగతించాల్సిన ప్రతిపక్షలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఏలూరి మండిపడ్డారు. గ్రామీణాభివృద్ధిపై స్పష్టమైన దృష్టి లేకుండా, రాజకీయ లాభాల కోసం అబద్ధపు ప్రచారాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి పథకాలను అడ్డుకోవడం కాకుండా, ప్రజల ప్రయోజనాల కోసం సహకరించాల్సిన బాధ్యత ప్రతిపక్షలపై ఉందన్నారు. గ్రామాలే దేశానికి పునాది అన్న సూత్రాన్ని ఆచరణలో పెట్టేలా వీబీఉజీ రామ్ జీ పథకం ముందుకు సాగుతోందని, దీనిపై తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# విద్యార్థులను అభినందించిన కలెక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 7)
బాపట్ల జిల్లా నుండి విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీల్లో అగ్రస్థానాలు సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు డిఇఓ శ్రీనివాస్‌తో కలసి విద్యార్థులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో అగ్రస్థానాలు సాధించడం జిల్లాకు గర్వకారణమని వీరి కృషి, అంకితభావం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. వృత్తి విద్య ద్వారా భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలు సృష్టించుకోవాలని ఆకాంక్షిస్తు విద్యార్థులను ప్రశంసించారు. డి ఈ ఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కిల్ పోటీలు డిసెంబర్ 29, 2025న విజయవాడలోని మురళీ రిసార్ట్స్‌లో ఘనంగా జరిగాయి. 10 వృత్తి విభాగాల్లో నిర్వహించిన ఈ విజయాలు బాపట్ల జిల్లా విద్యారంగానికి కీర్తి తెచ్చాయని డిఈఓ ఈ సందర్భంగా విజేతలైన కె అక్షయ, కె సాయి చరిస్మ, కె ఈశ్వరమ్మ, సి హెచ్ వైష్ణవి, పి ఉన్న వెంకటలక్ష్మి విద్యార్థినిలను అభినందించారు. ఈ పోటీల్లో ప్రతి విభాగానికి మొదటి స్థానానికి రూ.25,000, రెండవ స్థానానికి రూ.15,000, మూడవ స్థానానికి రూ.10,000 నగదు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో బాపట్ల జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలిచారు. పూర్తి వివరాల కోసం టి అంజనీ దేవి (9492813696), కె రమ్య లత (8106998009) సంప్రదించాలన్నారు. గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం చారులత, వొకేషనల్ కోఆర్డినేటర్ వి సత్యనారాయణ, సంబంధిత హెడ్‌మాస్టర్లు, వృత్తి శిక్షకులు, మా జిల్లా విద్యార్థులు హెల్త్‌కేర్, అగ్రికల్చర్ విభాగాల్లో రాణించడం సంతోషదాయకం. వీరి విజయం జిల్లా విద్యాశాఖ కృషికి ఫలితం. గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం చారులత తన అభినందనలు తెలిపారు. బాలికలు వృత్తి నైపుణ్యాల్లో రాణిస్తున్నారు. ఈ విజయం బాలికల సాధికారతకు నిదర్శనమన్నారు. వొకేషనల్ కోఆర్డినేటర్ వి సత్యనారాయణ మాట్లాడుతూ వృత్తి శిక్షణ ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయిలో పోటీ పడుతున్నారు. ఈ విజయాలు మరిన్ని ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. సంబంధిత హెడ్‌మాస్టర్లు, వృత్తి శిక్షకులు కూడా విద్యార్థుల కృషిని, శిక్షణను కొనియాడారు.





# పాఠశాలకు భోజనం ప్లేట్లు, గ్లాసులు వితరణ



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 7)
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయంలో ప్లేట్లు, గ్లాసుల కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నెమిలిదిన్నె చెన్నారెడ్డి పాఠశాల విద్యార్థులకు 100 భోజనం ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. సదరు భోజన ప్లేట్లు గ్లాసులను ఎన్‌సిఆర్ టీమ్ చేతులమీదుగా బుధవారం విద్యార్థులకు బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు అవసరమైన వస్తు సేవలను అందించడం అభినందనీయమన్నారు. దాతలు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో కంభం ఎంపిటిసి ఆనంద్, మండల వైసీపి యూత్ అధ్యక్షులు గురుమూర్తి, వైసీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు షాహిద్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ సభ్యునిగా నియమించినందుకు పవన్ కళ్యాణ్ కలిసి ధన్యవాదాలు తెలిపిన గౌతమ్ రాజు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 7)
జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గౌతమ్ రాజును రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యునిగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది అందరికీ తెలిసిన విషయమే. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సచివాలయంలో కలిసి తనకు అవకాశం ఇచ్చిన ఎస్సీ కమిషన్ సభ్యునిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు గౌతమ్ రాజు.సామాజిక న్యాయం, దళితుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ గౌతమ్ రాజు సేవలను గుర్తించి ఈ నియామకం చేపట్టారు. రాజకీయా లతో పాటు సామాజిక సేవలో ఆయనకు ఉన్న అనుభవం ఎస్సీ కమిషన్ కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నియామకంపై జనసేన పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుండే వ్యక్తికి ఈ అవకాశం రావడం సంతోషకరమని పలువురు నాయకులు కొనియాడారు.

## గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలి

### విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
### కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 7)
గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఐవీఆర్ఎస్ సర్వేలో 50 శాతం కన్నా తక్కువ ఫలితాలు సాధించిన గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలని ఆదేశించారు. చెత్త సేకరణపై ప్రతి నెల ప్రత్యేక దృష్టి పెట్టి ఫలితాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. క్లాప్ మిత్రులు సెలవుల్లో ఉన్న సందర్భాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి చెత్త సేకరణ నిలిచిపోకుండా చూడాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్యం బాగుంటే ప్రజల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిపివో ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)
గ్రామాలకు సేవ చేస్తే దేశానికి సేవ చేసినట్టేనని మహాత్మాగాంధీ మాటలలో పల్లెటూళ్లు దేశానికి పట్టు కొమ్మలు అనే నానుడిని నిజం చేస్తూ ఆంధ్రకేసరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గత నెలలో టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం, కొత్తపట్నం మండలం సంకువారిగుంట గ్రామాలను దత్తత తీసుకుని వారం రోజులు చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వాలంటీర్లకు సోమవారం ప్రశంస పత్రాలు అందచేశారు. వాటిని తీసుకున్నందుకు కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజానికి అవసరమైన కార్యక్రమాలు చేయాలని మీరు చేసే సేవ వల్లన సమాజం జాగృతం కావాలని ప్రత్యేక శిబిరం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్రబాబు, పి నీలిమ, బి శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇతర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## మండల టిడిపి విస్తృత స్థాయి సమావేశం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 7)
స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం మండల టిడిపి విస్తృతస్థాయి సమావేశం టిడిపి మండల ఉపాధ్యక్షుడు మహేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు మండవ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని, సూపర్ సిక్స్ పథకాలు అన్ని ఇచ్చామని తెలిపారు. సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి మాట్లాడుతూ 14వ తేదీ కొండేపిలో జరగబోయే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. మండలంలోని సమస్యలు ఉన్నట్లయితే మంత్రి స్వామి, సత్య దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మండల మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, మోరు బోయిన మాల్యాద్రి,ఎర్ర నరేంద్ర, దాసరి కృష్ణారావు, ముప్పాళ్ళ పిఎసిఎస్ చైర్మన్ మన్నెం రమణయ్య, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, పసల రమణయ్య, అనుమోలు సుధాకర్ బాబు, కొండారెడ్డి, ఉన్నాం శ్రీనివాసరావు, మన్యం మల్లికార్జునరావు, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ డబ్బుల కోసం స్నేహితుడి కిరాతక హత్య



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జనవరి 7)
మండలంలో సంచలనం సృష్టించిన హత్య కేసును డిఎస్పీ యు నాగరాజు ఆధ్వర్యంలో కంభం సీఐ మల్లికార్జున, బేస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రారెడ్డి ఎంతో చాకచక్యంతో ముద్దాయిని అరెస్ట్ చేసి చేధించారు. బుధవారం కంభం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలు డీఎస్పీ నాగరాజు వెల్లడించారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీ నందు దూదేకులకు చెందిన నాగూర్ ఇంటిని అద్దెకు తీసుకొని గత కొంతకాలంగా పొట్టేలు మాంసంను బేస్తవారిపేటలో విక్రయిస్తున్న మోక్షగుండం కొమరోలు చిన రంగయ్య, జయంపు కృష్ణ అను ఇద్దరూ గత కొంతకాలంగా ఒకే చోట ఉంటూ వ్యాపారం సాగిస్తున్నారు. గత నెల 31వ తేదీన జయంబు కృష్ణయ్యకు పింఛన్ రావడం చేత వచ్చిన రూ.4,000లు పింఛన్లు ఇంట్లో సరుకుల కోసం ఇమ్మని అడుగుగా దాని విషయమై ఇరువురి మధ్య కొంత గొడవ జరిగింది. సదరు రంగయ్య ఆవేశంతో నిద్రిస్తున్న జయంబు కృష్ణయ్యను మాంసం కోసే కత్తితో గొంతు పై, రెండు చేతి మనికట్లను నరకడంతో మృతుడు జయంబు కృష్ణయ్య అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ విషయమై భయపడిన కొమరోలు రంగయ్య ఇంట్లో నుంచి పారిపోవడం జరిగింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కేసును సిఐ మల్లికార్జున, బెస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రారెడ్డితో కలిసి డిఎస్పీ యు నాగరాజు పర్యవేక్షణలో చేధించడం జరిగిందన్నారు.

# ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి





ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు
రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నియమాల పై ఆటో డ్రైవర్స్‌కు అవగాహన కల్పించారు
రహదారి భద్రత మనందరి భాద్యత
రోడ్డు ప్రమాదాలు, నేరాల నియంత్రణలో ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్‌ల ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ కల్యాణ మండపంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆటో డ్రైవర్లుకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫాం ధరించాలని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని, నిర్లక్ష్యంగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి, అతి వేగంగా, ఓవర్ లోడుతో ఆటోలు నడపరాదన్నారు. ఆటో డ్రైవర్ల వృత్తిని జాగ్రత్తగా, గౌరవంగా నిర్వహించాలని, ఆటో డ్రైవర్లు నిబంధనలు మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గడమే కాకుండా చాలా వరకు ట్రాఫిక్ అవాంతరాలు ఉండవన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ అవగాహనతో ఉండి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను, రోడ్డు ట్రాఫిక్ సంజ్ఞలను పాటించాలన్నారు. ఆటోలకు రిజిస్ట్రేషను పత్రం, డ్రైవింగు లైసెన్సు, ఇన్సూరెన్సు, కాలుష్యం నియంత్రణకు పొల్యూషను ధృవ పత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. రహదారి భద్రత మనందరి భాద్యత రోడ్డు ప్రమాదాలు, నేరాల నియంత్రణలో ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలి. అసంఘిక కార్యకలాపాల గురించి, అట్టి వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని, ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేసినా, మహిళలు, పిల్లలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా ఆటో ప్రయాణికులకు, తాము ప్రయాణిస్తున్న ఆటోలకి సంబంధించిన పూర్తి వివరాలను అందుబాటులో ఉంచడంతో పాటు, వారు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి భరోసా కల్పించుట కొరకు ఆటోలకు డిజిటల్ నెంబర్లు కేటాయించడం జరుగుతుందని, ఇందులో డ్రైవర్ , ఓనర్ కు సంబందించిన పూర్తి వివరాలతో ఏ4 సైజ్ డిస్ప్లే బోర్డు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన 2 స్టిక్కర్స్‌ను ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిలో జీపీఎస్ ట్రాకింగ్ కూడ ఉంటుందన్నారు. డ్రైవర్స్, ఓనర్స్ ఇద్దరికి సంబంధించిన పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సీఐ జగదీష్ మాట్లాడుతూ ఆటో ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చే భాద్యత వారి పై ఉన్నదని, ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకొనేటప్పుడు, వారిని దించేటప్పుడు రోడ్డుకు దూరంగా మార్జిన్ లో ఆపుకోవాలన్నారు. ముఖ్య కూడళ్ళలో అనగా ఒంగోలులోని అద్దంకి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్‌ల వద్ద అస్తవ్యస్తంగా ఆటోలను నిలుపుతున్నారని, అట్టి వారి పై చర్యలు తీసుకుని, చలానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు 1 టౌన్ సీఐ నాగరాజు, తాలూకా సీఐ విజయకృష్ణ, ఎంవిఐ రామచంద్రరావులు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల పై తగు సూచనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు మాల్యాద్రి, శివ ప్రసాద్, శ్రీనివాస్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు సుమారు 400 మంది పాల్గొన్నారు.



## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 7)
ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సందర్శించి, భోజన నాణ్యత, రుచి, సుచి, శుభ్రత, నిర్వహణ తదితర తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్వాహకులకు రుచికరమైన నాణ్యమైన భోజనాలను తయారు చేయాలని సలహాలు ఇవ్వడమే కాకుండా, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, రుచితో సంతృప్తి చెంది, విద్యార్థులకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మార్కెట్ యార్డు చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, ప్రధానోపాధ్యాయురాలు కరీముల్లాబీ, మండల పార్టీ అద్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పొదిలి మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, బివి రెడ్డి, హబీబుల్లా, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.









## గాదె మధుసూదన్‌రెడ్డి, యోనా రాజును మర్యాదపూర్వకంగా కలిసిన సునీల్



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 7)
బాపట్ల జిల్లా వైయస్సార్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా యస్సి సెల్ కార్యవర్గ సమావేశంలో పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నత్తా యోనా రాజును చిన్నగంజాం మండల వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షుడు మేడికొండ సునీల్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ బలోపేతం,పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించారు. అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లేలా సమన్వయంతో పనిచేయాలని మేడికోండ సునీల్ ను పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నత్తా యోనా రాజు సూచించారు.

## వెంకటరత్నంను పరామర్శించిన వైసిపి సోషల్ మీడియా టీం సభ్యులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 7)
యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సభ్యుడు బరిగెల వెంకటరత్నంను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం నియోజవర్గం సోషల్ మీడియా కన్వీనర్‌తో పాటు సోషల్ మీడియా టీం సభ్యులు వెంకటరత్నంను పరామర్శించారు. వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ శ్యామ్ మాట్లాడుతూ వెంకటరత్నం త్వరగా కోలుకొని తిరిగి పార్టీ కార్యక్రమాలకు పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ శ్యామ్ తో పాటు నియోజవర్గకు సోషల్ మీడియా సభ్యులు సొంటి నాగార్జునరెడ్డి, కొమ్ము రవి, చెన్నయ్య, వెన్నా బ్రహ్మానందరెడ్డి, సిద్దేల అచ్చిబాబు, మొగల్ మోను, షేక్ మస్తాన్, తదితరులు పరామర్శించారు.



# ఆర్అండ్‌బి రహదారులు మూడు నెలల్లో ముస్తాబు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 7)

ఆర్ అండ్ బి రహదారులన్ని మూడు నెలలలో ముస్తాబు కానున్నాయని, జిల్లా ప్రజలకు బహుళ ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో నిర్మిస్తున్న వివిధ ప్రాజెక్టుల అభివృద్ధిపై సంబంధితశాఖల జిల్లా అధికారులతో బుధవారం హైబ్రిడ్ మోడ్‌లో సమావేశం నిర్వహించారు. రహదారుల నిర్మాణం పూర్తయితే ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు, ప్రజల రవాణా సౌకర్యం ఎంతో సులభతరం అవుతుందని కలెక్టర్ చెప్పారు. ఆయా మండలాలను అనుసంధానిస్తూ నిర్మించనున్న ఆర్ అండ్ బి రహదారులతో రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు. జిల్లాకు 11 రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు దశల వారీగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. రూ.51.75 కోట్లతో రహదారుల నిర్మాణాలు జరగనున్నాయని వివరించారు. ఆయా రహదారుల నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయా ప్రాంతాలను అనుసంధానిస్తూ రహదారులు బాగుంటే అభివృద్ధి అతివేగంగా జరుగుతుందన్నారు. జాంద్రపేట-వేటపాలెం- బాపట్లను కలుపుతూ రూ.3.50 కోట్ల నిధులతో రహదారిని నిర్మించనున్నారని తెలిపారు. అలాగే పెనుమూడి- లంక వాని దిబ్బ రహదారుల నిర్మాణానికి రూ.10.20 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. కర్లపాలెం గణపవరం ఏడు కిలోమీటర్ల రహదారికి రూ.4.75 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. భట్టిప్రోలు మండలం బేతపూడి-పల్లెకోన ఏడు కిలోమీటర్ల రహదారిని రూ. 2.50 కోట్లతో నిర్మించనున్నారన్నారు. చందోలు బ్రిడ్జి వద్ద నుంచి నిజాంపట్నం వరకు ఎనిమిది కిలోమీటర్ల రహదారి రూ.3.00 కోట్లతో నిర్మిస్తారని వివరించారు. అలాగే తెనాలి-చందోలు మధ్య ఐదు కిలోమీటర్ల రహదారిని రూ.ఒక కోటితో నిర్మిస్తారని, అల్లూరు మాచవరం ఆరు కిలోమీటర్ల రహదారికి రూ.6.00 కోట్లు మంజూరు అయ్యాయని, బ్రాహ్మణ కోడూరు- భట్టిప్రోలు19 కిలోమీటర్ల రహదారికి రూ.4.00 కోట్లు, రేపల్లె-నిజాంపట్నం ఏడు కిలోమీటర్ల రహదారికి రూ.3.00 కోట్లు, పర్చూరు-పెద్ద జాగర్లమూడి వరకు 17 కిలోమీటర్ల మేర రహదారికి రూ.8.80 కోట్లు, బాపట్ల-పర్చూరు మధ్య 13 కిలోమీటర్లు రహదారికి రూ.ఐదు కోట్లు నిధులు మంజూరయ్యాయి అన్నారు. సత్వరమే పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గుంతల రహిత రహదారుల కొరకు ఎస్ హెచ్ కింద రూ.48.51 లక్షలు, ఎండి ఆర్ కింద మరో రూ.43.60 లక్షలు






మంజూరయ్యాయని కలెక్టర్ చెప్పారు. రేపల్లె, చీరాల ఆర్ అండ్ బి డిఈలు విధులపట్ల నిర్లిప్తంగా ఉండడం, అభివృద్ధి పనులలో జాప్యం జరగడంపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అమర్తలూరు, బాపట్ల, పీవీపాలెం మండలాల్లో ఈ పనులు అత్యంత వేగంగా చేయాలన్నారు. ఫిబ్రవరి 28వ తేదీలోగా వీటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరో 15 రహదారుల నిర్మాణ, మరమత్తు పనులకు రూ.17 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలో మంజూరు కానున్నాయన్నారు. 24 రైల్వే ఓవర్ బ్రిడ్జిలు జిల్లాలో నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం రూ.1,440 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే జాతీయ రహదారుల నిర్మాణాలు జరుగుతుండగా, రహదారులకు ఆటంకం ఆర్ ఓ బి లు నిర్మించడం ద్వారా ప్రమాదాలు నివారించగలమని, ప్రయాణ సమయం ఎంతో కలిసి వస్తుందన్నారు. బాపట్ల జిల్లాలో రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందన్నారు. స్వదేశీ దర్శన్ కింద సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ స్థలం, రెవెన్యూ ఉత్పత్తికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. నిజాంపట్నంలో రూ.65.92 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు నిర్మాణం జరుగుతుందని, ఆ పనులు వేగంగా కొనసాగించాలన్నారు. అలాగే నిజాంపట్నంలో ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. రూ.2.64 కోట్లతో మత్స్యకారులకు ఫెసిలిటీ సెంటర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ.25 కోట్లతో చీరాలలో చేపట్టిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని మే నెలలోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మంజురైన ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు త్వరగా చేపట్టాలన్నారు. ఆర్టిజం, భవిత కేంద్రాల నిర్మాణం వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నివేదిక ఇవ్వకపోవడం, సమావేశానికి గైర్హాజరైన పంచాయతీరాజ్ ఈఇపై చర్యలు ఉంటాయన్నారు. రూ.2.27 కోట్లతో 10 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల భవనాల మరమ్మతులు చేస్తున్నామని వివరించారు. పీఎం అజయ్ పథకం కింద జిల్లాలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాలకు రూ.3 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. అధికారులు పనిచేసిన చోట గొప్పగా ప్రజలకు సేవలు అందించాలని మార్గనిర్దేశం చేశారు. విధులు నిర్వహించాలి, అధికారులు, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. చిత్తశుద్ధి, నిబద్ధతతతో పనిచేయాలని ఇంజినీరింగ్ అధికారులలో స్ఫూర్తినింపారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి డిఈ అరుణకుమారి, మత్స్య శాఖ డిడి గాలి దేవుడు, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ఆయా అనుబంధశాఖల జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఎంఎస్ఎంఈ డైరెక్టర్లు కృషి చేయాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 7)

రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్‌గా వినుకొండ నియోజకవర్గం ఈపూరు టిడిపి నాయకులు రాపర్ల జగ్గారావును ప్రభుత్వం నియమించడం ఎంతో సంతోషకరమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళగిరిలోని గోపు గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన ప్రమాణస్వీకారం మహోత్సవానికి ముఖ్య అతిథిగా చీఫ్ విప్ జీవి హాజరై డైరెక్టర్ రాపర్ల జగ్గారావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) వృద్ధి కోసం డైరెక్టర్లు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ఆంధ్రప్రదేశ్ మీావీజు మరియు ఎంటర్ పెన్యూర్ డెవలప్మెంట్ పాలసీ 4.ం ద్వారా " ఒక వ్యవస్థాపకుడు, ఒక కుటుంబం " లక్ష్యాన్ని సాధించే దిశగా పయనించాలన్నారు. గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు, నిరుద్యోగం, పేదరికంని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ పరిధిలో నడుస్తున్న లక్ష్యాలకు అనుగుణంగా డైరెక్టర్లు కొత్త పాలసీలను రూపొందించడం, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని, ఎంఎస్ఎంఈ లకు అవసరమైన ప్రోత్సాహకాలు, మద్దతును అందించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పదవికి వన్నె తెచ్చి, పరిశ్రమల వృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జగ్గారావు తెలిపారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 15వ డివిజన్ డెవలప్మెంట్‌కు గ్రాస్ కట్టర్‌ని కమిషనర్‌కి అందజేసిన టిడిపి నాయకులు పొదిలి శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు స్ఫూర్తితో 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ ఆధ్వర్యంలో 15వ డివిజన్ డెవలప్మెంట్ కోసం బుధవారం మున్సిపల్ కార్యాలయంలో గ్రాస్ కట్టర్ (గడ్డి కోసే మిషన్) ఒంగోలు నగర కార్పొరేషన్ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావుకి అందజేయడం జరిగింది. గ్రాస్ కట్టర్ మిషన్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొదిలి శ్రీనివాసరావు అందజేశారు. 15వ డివిజన్ ప్రజల తరుపున డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒకరికి ఇన్సపేర్‌గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హగ్గయ్య రాజు, బూత్ ఇంచార్జ్‌లు అరుణ, జగదీష్, కన్వీనర్ శివ, ఐటీడీపి 15వ డివిజన్ అధ్యక్షులు సిద్దిక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, 14 వ డివిజన్ అధ్యక్షులు బెజవాడ ఆంజనేయులు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యాసరపు ఏడుకొండలు, కార్పొరేషన్ సిబ్బంది, పిచ్చయ్య, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ సుబ్బయ్య, మురళి పాల్గొన్నారు.







# పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 7)

మండలంలో రీ-సర్వే పూర్తయిన గ్రామాలకు వచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలను బుధవారం ఉదయం తొర్రగుడిపాడు గ్రామ సచివాలయం నందు, మధ్యాహ్నం వి అగ్రహారం ఎంపీ యూపీ స్కూల్ నందు గ్రామ సభ నిర్వహించి మండల తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య ప్రభుత్వ రాజముద్రతో గల నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు చీమకుర్తి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ మౌనిక శ్రీలక్ష్మి, గ్రామ రెవిన్యూ అధికారులు వెంకటరెడ్డి, నారపరెడ్డి, నాగేశ్వరరావు ,స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, స్థానిక గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సీడ్ క్యాపిటల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, జనవరి 7)

విత్తన మూలధనం (సీడ్ క్యాపిటల్)తో మహిళా సంఘాల సభ్యులు ఉపయోగించుకొని ఆర్థికం గా బలోపేతం కావాలని,అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లును సద్వినియోగం చేసుకోవాలని రవీంద్ర కోరారు. బుధవారం ఇంకొల్లు మండల సమైక్య కార్యాలయం నందు ఇంకొల్లు, కొరిశపాడు, జె. పంగులూరు మండలాలుకు సీడ్ క్యాపిటల్, ఉద్యమి ఆధార్ రిజిస్ట్రేషను కార్యక్రమం పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డి.ఐ.సి జి రామక్రిష్ణ మాట్లాడుతూ ఉద్యమి ఆధార్ ఏవిధం గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల గుర్చి మహిళా పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడ్ క్యాపిటల్ డిపిఎమ్ ప్రమీల, ఏపిఎం ఎల్ హేచ్ కే రవీంద్ర, ఎపిఎమ్ లు బి అనురాధ, ఎస్ మాణిక్యరావు, సిసిలు, ఎంఎస్ఎలు, విఓఎలు, సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసును ఛేదించిన వైపాలెం పోలీసులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 7)

యర్రగొండపాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి గోవిందులు ఈ నెల 4వ తేదీ నుంచి కనిపించకపోవడంతో భార్య పోలేపల్లి రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ పి చౌడయ్య మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ చౌడయ్య నేతృత్వంలోని బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివరాలను సేకరించి మంగళవారం రాత్రి శ్రీశైలంలో గుర్తించారు. ప్రస్తుతం ఆయన సురక్షితంగా ఉన్నారన్నారు. అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేసి బుధవారం కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ చౌడయ్య మాట్లాడుతూ తప్పిపోయిన వారు ఎవరికైనా తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పాడనా తెలుగు పాట కార్యక్రమంలో కృష్ణవేణి ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)
గుంటూరులో అంగరంగ వైభోగంగా గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 3, 4, 5న నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహా సభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడనా తెలుగు పాట అనే కార్యక్రమంలో అన్నీ జిల్లాల నుంచి ఎంపిక చేయబడిన గాయని, గాయకులలో మార్కాపురం నుంచి కృష్ణ వేణి ఎంపికయ్యారు. ఆ కార్యక్రమంలో రెండు పాటలను పాడి మెడల్, సర్టిఫికెట్‌ను ఆంధ్ర సారస్వత పరిషత్ సమన్వయకర్త రెడ్డప్ప, అమ్మ పండు చేతుల మీదుగా అందుకున్నారు.

## గోదాదేవిని తోబట్టువుగా భావించి సారెను సమర్పించడం అంటే శాశ్వత వైకుంఠ ప్రాప్తిని కోరుకోవడమే



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)
గోదాదేవిని తోబట్టువుగా భావించి సారెను సమర్పించడం అంటే శాశ్వత వైకుంఠ ప్రాప్తిని కోరుకోవడమేనని



టిటిడి అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు తిరుప్పావై ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. సంతపేట సాయిబాబా మందిరం ప్రాంగణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనాలలో భాగంగా గోష్టిలో పాల్గొన్న మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీర, జాకెట్టు, పండ్లు, మిఠాయిలు తదితర 108 రకాల వస్తువులను సారె రూపంలో సమర్పించారు. ఆనాడు గోదాదేవితో గోపికలకు ఉన్న బంధుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని నేడు తిరుప్పావై గోష్టి మహిళలు కూడా అమ్మవారితో భక్తి అనే ఆత్మీయ అనుబంధాని పెంచుకునేందుకు సారెను సమర్పించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ముందుగా రోజువారి కార్యక్రమంలో భాగంగా తిరుప్పావై పారాయణ, ప్రవచనం అనంతరం పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని మేళతాళాలతో నగరోత్సవం నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుప్పావై గోష్టి అధ్యక్షురాలు దామచర్ల లక్ష్మీ ప్రసన్నకుమారి, సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అలహరి చెంచలరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా కృషి చేయాలి

### రవాణా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 7)
మార్కాపురం జిల్లాను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నారాయణరెడ్డితో కలిసి బిజెపి ఇన్చార్జ్ ఉమ్మడి కాశీనాథ్, బిజెపి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటించడం అందరి బాధ్యత అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నిర్మూలనపై కఠిన చర్యలు చూసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వ సమర్థ చర్ల వల్ల రోజుకు ప్రమాదాలు తగ్గుతున్నాయన్నారు. జనసేన ఇన్చార్జి కాశీనాథ్ మాట్లాడుతూ రహదారులపై ప్రజల భద్రతా కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రవాణా శాఖ జిల్లా ఇన్చార్జ్ ఆర్టీవో శ్రీ చందన మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలపై యువత అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ శోధన చేయవద్దని హితవు పలికారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ ప్రమాదకరం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగరాజు, సీఐ సుబ్బారావు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డన్, సెర్చ్ నిర్వహించిన ప్రకాశం పోలీసులు

### సరైన పత్రాలు లేని 23 బైకులు, ఒక ట్రాక్టర్, ఒక ఆటో స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)
ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి బుధవారం ఉదయం సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో వడ్డెర కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో పోలీస్‌లు ఆయా ప్రాంతాలోని అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్లల్లో, గ్రామ శివారులు, ముఖ్యమైన కూడళ్లు, పలు షాప్‌లలో డ్రోన్ కెమెరాలతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో సరైన పత్రాలు లేని 23 బైకులు, ఒక ట్రాక్టర్, ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌కి ప్రజల వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. వారి ప్రాంతంలో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112,100 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్డన్‌సెర్చ్‌లో ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, సంతనూతలపాడు ఎస్ఐ అజయ్ బాబు, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, ఒంగోలు టు టౌన్ ఎస్ఐ పున్నారావు, ఎస్ఐలు రాజ్ కుమార్, మాచర్ల, సిబ్బంది పాల్గొన్నారు.







# రైతులకు మేలు చంద్రన్నతోనే సాధ్యం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### కంభంపాడు గ్రామంలో పాస్ పుస్తకాల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జనవరి 7)
రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి మేలు చేసే ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడే నని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. నూజిల్లా మండలం, ఖమ్మంపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన "మీ భూమి మీ హక్కు" సదస్సుకు చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు ప్రభుత్వ రాజ్యముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ అనంతరం జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చి రైతుల భూములను కాజేసేందుకు గత వైసిపి ప్రభుత్వం కుట్ర పండిందన్నారు. పొలాల్లో వేసే హద్దు రాళ్ల మీద, రైతు పట్టాదారు పాస్ పుస్తకాల మీద తన బొమ్మను వేసుకున్న జగన్మోహన్ రెడ్డి తానే భూములకు యజమాని అన్న చందంగా వ్యవహరించారని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రీ సర్వే ద్వారా రైతుల భూముల్లో వ్యత్యాసాలు వచ్చి భూములు తగ్గుదల వల్ల అన్నదాతలు రెవిన్యూ కార్యాలయాల చుట్టూ నాడు తిరగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి రైతులకు మేలు చేసే ల్యాండ్ గ్రాబిగ్ చట్టాన్ని తీసుకువచ్చిందని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షలకు పైగా, పల్నాడు జిల్లాలో 90 వేలకు పైగా ప్రభుత్వ రాజపుత్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ అధికారులు నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తిస్తే ఆ భూములను భూమిలేని నిరుపేదలకు పంచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ఎఫ్‌పిఓతో రైతులకు మేలు

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 7)
ఉమెన్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా రైతులు తమ వనరులను, ఉత్పత్తులను సమష్టిగా నిర్వహించుకోవడానికి, తమ ఉత్పత్తులను సమష్టిగా విక్రయించడం, మంచి ధర పొందడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, యంత్రాలను తక్కువ ధరకు పొందడం, రుణ సదుపాయాలు పోందవచ్చాని మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య అన్నారు. బుధవారం మండలంలో వెలుగు డిఆర్డిఏ, మహిళా రైతు ఉత్పద్దాల సమాఖ్య ఆద్వర్యంలో ఎఫ్ పి ఓ కార్యాలయన్ని తెదేపా మండల అధ్యక్షడు పొద వీరయ్య , డిపిఎం రవీంద్ర, మాజీ జెడ్పిటిసి లక్ష్మ, మండల కార్యదర్శి అజాద్ చేతుల మేదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఎం రవీంద్ర మాట్లాడుతూ ఈ కార్యాలయం యొక్క ముఖ్య ఉద్దేశ్యము గ్రామంలో ఉన్న మహిళా రైతుల ఎవరైతే ఉన్నారో వారందరినీ గ్రూపులుగా ఫామ్ చేసి ఆ గ్రూపులన్నిటిని కలిపి ఎఫ్‌పిఓగా సమీకరించాటం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఈ సంవత్సరము గ్రామంలో పండించేటువంటి పంట ఏదైతే ఉందో దానిని ఎఫ్‌పిఓ ద్వారా కొనుగోలు చేసి రైతులకు మేలు జరిగే విధంగా, గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. వీటితో పాటు రైతు అనుబంధ వ్యాపారాలు, సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలు,పండ్ల వ్యాపారము చేయ్యటం జరుగుతుందని దినిలో రైతులు చేసి ఉత్పత్తులు అమ్ముకోని అర్థికంగా లాభపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎమ్ సుబ్బారావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎఫ్‌పిఓ అధ్యక్షలు అంజనాదేవి, మండల సమైక్య అధ్యక్షరాలు శారదమ్మ, గ్రామ సర్పంచి రాయని అత్మరావు,ఉప సర్పంచ్ రాఘవయ్య,మోటుపల్లి సర్పంచ్ వడ్లముడి సంబశివరావు, నీలాయపాలెం సర్పంచ్ శ్రీనివాసరావు, సీసీలు ఎఫ్ఈఓ సిసి వెంకటస్వామి, మాధవి, శ్రీలక్ష్మ, వివోఏలు పాల్గొన్నారు.






## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

### కొందరు ఏపీఓ, మండల స్థాయి అధికారుల పని తీరు పై మండిపడ్డ డ్వామా పీడీ

### పని తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు డ్వామా పీడీ జోసెఫ్








(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 7)
చీమకుర్తి మండలం 17వ రౌండ్ ఉపాధి హామీ పథకం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సామాజిక తనిఖీలో భాగంగా చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జి. జోసెఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 799 పనులకు సంబంధించి తొమ్మిది కోట్ల 28 లక్షల రూపాయలు ఖర్చు చేశారని, తొమ్మిది లక్షల 22 వేల రూపాయలు రికవరీ చేశామని, పెనాల్టీలు 14 వేల రూపాయలుగా గుర్తించామని తెలియజేశారు. ఉపాధి హామీ పనిలో నిర్లక్ష్యం వ్యవహరించిన కొందరు మండల స్థాయి అధికారులపై ఏపీవో లపై పీడీ మండిపడ్డారు. పనిలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డి వివో అశ్విన్ కుమార్, అంబుడ్స్ మాన్ మనోహర్, ఎస్టియం కే సత్యనారాయణ, ఎంపీడీవో రాఘవేంద్ర, జడ్పీటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ జేష్ట శ్రీనివాసరావు ఉపాధి హామీ సిబ్బంది, ఆడిట్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మార్కాపురం జిల్లాను త్వరలోనే అభివృద్ధి బాట పట్టిస్తాం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 7)

మార్కాపురం జిల్లాను త్వరలోనే అభివృద్ధి బాట పట్టిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 22 వ వార్డులో చంద్రన్న మార్కాపురం జిల్లా ప్రకటించిన సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే బుధవారం మార్కాపురం పట్టణంలోని 22 వ వార్డ్ లో చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో ప్రత్యేక జిల్లా కోసం 63 రోజులపాటు ఉద్యమం చేశామని, చివరికి నిరాహార దీక్షలు చేసిన తర్వాత అమరావతికి సైకిల్ యాత్ర ప్రారంభించినప్పుడు పోలీసులు అరెస్టు చేసి హాస్పటల్లో బలవంతంగా ఏక్కించారని తదనంతరం ఉద్యమ తీవ్ర రూపం తెలిసిన మన పెద్దాయన నారా చంద్రబాబునాయుడు తన జన్మదిన సందర్భంగా ఆ రోజు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరం కాలంలోనే మార్కాపురం జిల్లా ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఈ వైసీపీ నాయకులకు ప్రత్యేక మార్కాపురం జిల్లాతో ఏమి తోచడం లేదని, మార్కాపురం జిల్లా ద్వారా ఏం సాధిస్తారని అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. మార్కాపురం జిల్లాతో ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని వెనుకబడిన జిల్లా ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చి అభివృద్ధి సాధిస్తామని మార్కాపురం పట్టణం దినదినాభివృద్ధి చెంది ఇటు సీత నాగులవరం గ్రామం దాకా, అటు దేవరాజు గట్టు వరకు, ఒంగోలు రోడ్లు గనుల వరకు, ఇటు హనుమాన్ కుంట వరకు మార్కాపురం విస్తరిస్తుందని తద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతామని చివరకు రైతుల భూములు కూడా రెండు మూడు రెట్లు పెరుగుతాయని భవిష్యత్తులో అనేక పరిశ్రమలు, మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయని అన్నారు. ఈ ప్రాంతానికి ఏది తెచ్చిన తానే సాధించాలని వెలుగొండ ప్రాజెక్టు రెండు టన్నెల్ అయినా, మార్కాపురం జిల్లా అయిన, మార్కాపురం జిల్లా ఆసుపత్రి అయిన, త్వరలోనే మార్కాపురం కు ఒక మిర్చి యార్డు సాధిస్తానని అన్నారు. ఏ వైసీపీ నాయకుడైన ఇంతవరకు మార్కాపురం కు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. మొన్న వచ్చిన మొంథా తుఫాన్ అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఎక్కడికి పోయారని మేము, ప్రజా ప్రతినిధులు, అధికారులు కష్టంచి పనిచేసి నియోజకవర్గంలో ఎక్కడ ప్రాణ నష్టం ఆస్తి నష్టం లేకుండా చూసామని గుర్తు చేశారు. ఈ వైసీపీ నాయకులు మాత్రం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారనే తప్పుడు ప్రచారంతో కోటి సంతకాలు అంటూ రోడ్ల పై పడి ప్రతి ఊర్లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి డప్పులు కొట్టించుకుంటున్నారన్నారు. దీనివల్ల ప్రజలకు ఏ ఉపయోగమో తమకు తెలవటం లేదని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. అనంతరం మహిళలు ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇచ్చినందుకు కృతజ్ఞతతగా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీ క్రిష్ణారావు, తెలుగుదేశం నాయకులు, 22వ వార్డు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, ఎన్డీఏ కుటమి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తిని నింపుకోవాలి

## ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 7)

యువత క్రీడా స్ఫూర్తిని నింపుకుని అన్నీ రంగాల్లో రాణిస్తారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఎస్కేబీఆర్ కళాశాల గ్రౌండ్ నందు సంక్రాంతి సంబరాల్లో భాగంగా శ్రీ భవనాశి పద్మావతి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ వేడుకల్లో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే జూలకంటి, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మానసిక ఉల్లాసానికి దోహదపడే క్రీడాలను ప్రోత్సహిస్తున్న కమిటీ సభ్యులను వారు అభినందించారు. అనంతరం మైదానంలో బ్యాట్ పట్టుకుని క్రికెట్ అడి, ఉల్లాసంగా సేద తీరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదగా జర్నలిస్టులకు టిడిపి డైరీ పెన్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జనవరి 7)

2026వ సంవత్సరం సంక్రాంతి పండగ పురస్కరించుకుని ముందస్తుగా నెల్లూరు రోడ్డు లోని మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ఛాంబర్లో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి చేతులమీదుగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎంఆర్ఎఫ్ టైర్స్ రమణారెడ్డి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలో పనిచేస్తున్న పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు తిరుమల డైరీ, పెన్ను అందజేస్తూ శాలవతొ సత్కరించి పలువురికి ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఎన్నడూ లేని విధంగా విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులను గుర్తించి స్వామివారి డైరీ శాలువాతో సత్కరించి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, రమణారెడ్డి లకు హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి గాజులపల్లి కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా రైతు విభాగ కార్యదర్శి పంగాచెన్న కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూత్త శ్రీరాములు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గుర్రంపాటి తిరుపాల్‌రెడ్డి, గుర్రంపాటి కృష్ణారెడ్డి, 11వ వార్డ్ ఇంఛార్జి వేముల సుబ్బారాజతో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, మీడియా సోదరులు పాల్గొన్నారు.









# పాఠశాలలు నిబంధనలు పాటించాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 7)

ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను అనుసరించాలని, విద్యార్థుల భద్రతకు సంపూర్ణ బాధ్యత వహించాలని ఎంఈవో 1 అబ్దుల్ సత్తార్ తెలిపారు. బుధవారం స్థానిక కృష్ణవేణి యూపీ స్కూల్లో విద్యార్థుల హాజరు, వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు,వార్షిక రుసుము వసూళ్ళు తదితర అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో సిఆర్పీ మురళీమోహన్, స్కూల్ అడ్మిన్ డి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



# మా ఎమ్మెల్యే తాటిపర్తి పై నోరు జారితే మండలంలో తిరగలేరు ఖబర్దార్



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 7)

మీకు అధికారం ఉంటే చేతనైతే ప్రజలకు మేలు చేయండి అంతేగాని మా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై నోరు జారితే మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరగలేరు ఖబర్దార్ అని వైసీపీ మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్రిపురాంతకంలో మీ మండల కన్వీనర్‌ని అడ్డం పెట్టుకొని మీరు వసూళ్ళకి పాల్పడడం లేదా? ఈవీఎంలు అడ్డం పెట్టుకొని మీ నాయకుడు ముఖ్యమంత్రి అయిన, నువ్వు ఇక్కడ గెలవలేకపోయావు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రభల పై మీసాలు మెలేయడం, తొడలు కొట్టడం ఎవరైనా చేస్తారు. నీ కంటుకున్న అవినీతి మరకని ఇప్పుడున్న సమయంలో నైనా ప్రజలకు మేలు చేసి కొద్దిగా అయినా చెరిపేసుకోండని సలహా ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# కామేపల్లి సీతారామయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోతినేని శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)

పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్యకి బుధవారం వెంకటరమణ హాస్పటల్లో మద్దిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్టినేని అయ్యన్న, రావిపాటి శ్రీనివాసరావు, తదితరులు కూడా సీతా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 15వ డివిజన్ నాయకులకు ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)

జిల్లా టిడిపి కార్యాలయంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమంలో బాగా పని చేసిన కార్యకర్తలకు ప్రశంస పత్రాలను ఒంగోలు శాసనసభ్యులు అందజేశారు. రాంనగర్ 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, క్లస్టర్ ఇంచార్జి పాలూరి వెంకటేశ్వరరెడ్డి, డివిజన్‌లోని నాయకులకు, కార్యకర్తలకు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలను అందజేశారు.

# శక్తి సదన్ మహిళల షెల్టర్ హోమ్‌లో నూతన వస్త్రాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 7)

ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి ఆధ్వర్యంలో ఆర్ వి హ్యాండ్లూమ్స్ వారి సహకారంతో హౌసింగ్ బోర్డ్‌లోని శక్తి సదన్ మహిళల షెల్టర్ హోమ్ లో నూతన సంవత్సర సందర్భంగా నూతన వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది. 45 మందికి పైగా మహిళకు చీరలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమితి కోశాధికారి బీరం అరుణ అధ్యక్షత వహించగా గౌరవ అతిధులుగా సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ, మాజీ మహిళా కమిషన్ మెంబర్ తమ్మిశెట్టి రమాదేవి, గుంటుపల్లి శ్రీదేవి, సిహెచ్ కనకదుర్గ, శనగపల్లి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని నూతన సంవత్సరంలో కొత్త అడుగులు వేయాలని ధైర్యంగా ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.